# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

## శిల్పం, చిత్రలేఖన శాఖ, లలితకళాపీఠం

## నమూనా ప్రశ్నాపత్రం

సమయం: 1 గంట మార్కులు: 50

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి

1. ఈ క్రింది వాటిలో ఒకటి మాత్రం ప్రాథమిక మరియు ద్వితీయశ్రేణి రంగు కాదు
   1) నారింజ 2) గోధుమ
   3) పసుపు 4) ఊదా
2. కుతుబ్ మినార్ ఎక్కడ నిర్మించారు?
   1) ఔరంగాబాద్ 2) హైదరాబాద్
   3) ఢిల్లీ 4) సికింద్రాబాద్
3. ఎవరి జన్మదినాన్ని తెలంగాణా భాషాదినోత్సవంగా జరుపుకుంటారు?
   1) కాళోజీ నారాయణరావు 2) సి. నారాయణరెడ్డి
   3) జయశంకర్ 4) దాశరథి
4. జె.జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఎక్కడ నెలకొల్పబడింది?
   1) ఢిల్లీ 2) ముంబయి
   3) కోల్‌కతా 4) మద్రాసు
5. 'జటాయువధ' అనే తైలవర్ణ చిత్రాన్ని గీచిన చిత్రకారుడెవరు?
   1) కొండపల్లి శేషగిరి రావు 2) రాజా రవివర్మ
   3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) పి.టి. రెడ్డి
6. ఎవరి పరిపాలనా కాలంలో మొఘల్ చిత్రకళకు 'స్వర్ణయుగం' అని పేరు
   1) హుమయూన్ 2) అక్బర్
   3) జహంగీర్ 4) షాజహాన్
7. పద్మశ్రీ లక్ష్మాగౌడ్ ఒక సుప్రసిద్ధ
   1) చిత్రకారుడు 2) నాట్యాచార్యుడు
   3) గాయకుడు 4) నటుడు

8. ఈ క్రింది వాటిలో తేలికగా ఉండే పదార్థం ఏది?
1) ప్లాస్టర్ ఆఫ్ పారిస్ 2) మట్టి
3) కాగితం గుజ్జు 4) బోన్ చైనా

9. తాజ్‌మహల్ ఎక్కడ ఉంది?
1) ఆగ్రా 2) ఢిల్లీ
3) మధ్యప్రదేశ్ 4) అమృత్‌సర్

10. జహంగీర్ ఆర్ట్స్ గ్యాలరీ ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ముంబయి
3) గోవా 4) సూరత్

11. నీలం మరియు పసుపు రంగులను మేళవించగా వచ్చే రంగు
1) ఊదా 2) ఆకుపచ్చ
3) నారింజ 4) గులాబి

12. 'స్థూప' అనునది ఈ క్రింది వాటిలో ఏ మతానికి చెందిన నిర్మాణం?
1) హిందూ 2) క్రైస్తవం
3) బౌద్ధం 4) జైన

13. తెలంగాణా రాష్ట్రంలో గల మొత్తం జిల్లాల సంఖ్య
1) 13 2) 23
3) 33 4) 31

14. ఇటీవల కన్నుమూసిన విజయనిర్మల ఏ రంగానికి చెందినవారు?
1) చిత్రకళ 2) సంగీతం
3) సినిమా 4) ఆటలు

15. ఇంద్రధనస్సులోగల వర్ణాల సంఖ్య
1) 5 2) 6
3) 7 4) 9

16. నీలం రంగును తెలుపుతో మిశ్రమం చేస్తే లభించే రంగు
1) గులాబి 2) ఆకాశ నీలం
3) ముదురు నీలం 4) సముద్ర నీలం

17. ఈ క్రింది వాటిలో తేలికపాటి గీతలను గీసేందుకు సాధారణంగా ఈ పెన్సిల్‌ను ఉపయోగిస్తారు
1) 3 H 2) H B
3) 4 B 4) 12 B

18. 'చార్మినార్' ఏ నగరంలో కలదు?
1) సైబరాబాద్ 2) సికింద్రాబాద్
3) హైదరాబాద్ 4) జహీరాబాద్

19. నిర్మల్ వర్ణచిత్రాలకు పేరు మోసిన జిల్లా ఏది?

1) ఆదిలాబాద్ 2) వరంగల్

3) మహబూబ్ నగర్ 4) మెదక్

20. రామప్ప ఆలయం ప్రధానశిల్పి ఎవరు?

1) రేచర్ల రుద్రుడు 2) రామప్ప

3) దంఖనాచార్యుడు 4) బసవన్న

21. సంగమేశ్వర ఆలయం ఈ క్రింది వాటిలో ఒక ప్రాంతంలో ఉంది

1) ఆలంపూర్ 2) పాలమూరు

3) గద్వాల 4) పాలంపేట్

22. గోడలపై వేసే చిత్రాలను ఇలా పిలుస్తారు

1) బాతిక్ చిత్రాలు 2) గోడ పత్రాలు

3) కుడ్య చిత్రాలు 4) పట చిత్రాలు

23. ఈ క్రింది వాటిలో ప్రాథమిక రంగు కానిది ఏది?

1) పసుపు 2) ఆకుపచ్చ

3) నీలం 4) ఎరుపు

24. ప్రసిద్ధ కాకతీయ కళాతోరణం ఈ జిల్లాలో కలదు

1) నల్గొండ 2) నిజామాబాద్

3) రంగారెడ్డి 4) వరంగల్

25. చార్మినార్‌ను నిర్మించినది ఎవరు?

1) కులీకుతుబ్‌షా 2) అబుల్ హాసన్

3) ఇబ్రహీం ఆదిల్‌షా 4) కుతుబ్–ఉల్–ముల్క్

26. అర్జున అవార్డును ఈ రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి ఇస్తారు

1) కళ 2) సాహిత్యం

3) సినిమా 4) క్రీడలు

27. తెలుగు సినిమా రంగాన్ని ఇలా కూడా పిలుస్తారు

1) కోలీవుడ్ 2) బాలీవుడ్

3) టాలీవుడ్ 4) హాలీవుడ్

28. ప్రపంచ ప్రసిద్ధి చెందిన 'మోనాలిసా' చిత్రం సృష్టికర్త ఎవరు?

1) రఫెల్ 2) లియోనార్డ్ డావన్సీ

3) మైఖేలాంజిలో 4) పికాసో

29. చెరియాల్ గ్రామం దేనికి ప్రసిద్ధి

1) పట చిత్రాలు 2) హస్తకళలు

3) చేనేత 4) కలంకారి

30. క్రింది వారిలో చిత్రకారులు ఎవరు?

1) తోట వైకుంఠం 2) మంజుభార్గవి

3) మొదటి నాగభూషణ శర్మ 4) అలేఖ్య పుంజాల

31. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంచాలకులు ఎవరు?

1) కె.వి. రమణాచారి 2) మామిడి హరికృష్ణ

3) కోట్ల హనుమంతరావు 4) డి. విజయ భాస్కర్

32. తొలి 'మాటల' సినిమా ఏది?

1) దేవదాసు 2) సత్యహరిశ్చంద్ర

3) భక్తప్రహ్లాద 4) పాతాళ భైరవి

33. శ్రీ ఎక్కా యాదగిరి రావు ఈ క్రింది వాటిలో ఒకదానిలో ప్రసిద్ధులు

1) శిల్పకళ 2) సంగీతం

3) వైద్యం 4) నటన

34. సాలార్‌జంగ్ మ్యూజియం ఎక్కడ ఉంది?

1) ఢిల్లీ 2) ముంబయి

3) హైదరాబాద్ 4) గోవా

35. భారతీయ పురాణాలు, ఇతిహాసాల ఆధారంగా దేవతామూర్తులను చిత్రించిన చిత్రకారుడెవరు?

1) ఎం.ఎఫ్. హుస్సేన్ 2) రాజా రవివర్మ

3) ఎస్.ఎం. పండిత్ 4) కాపు రాజయ్య

36. రామప్ప దేవాలయ శిల్పకళలో ఈ నాట్యానికి సంబంధించిన భంగిమలు కనిపిస్తాయి

1) కూచిపూడి 2) భరత నాట్యం

3) మోహినీయాట్టం 4) పేరిణి

37. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఎప్పుడు అవతరించెను?

1) 17 ఫిబ్రవరి 2014 2) 9 డిసెంబర్ 2013

3) 2 జూన్ 2014 4) 14 ఫిబ్రవరి 1960

38. 'ది లాస్ట్ జడ్జిమెంట్' పెయింటింగ్‌ను సృష్టించిన చిత్రకారుడు

1) మైఖెలాంజిలో 2) లియోనార్డ్ డావిన్సీ

3) రఫెల్ 4) గోయా

39. 'బోనాలు' పండగ సందర్భంగా ఈ దేవతను కొలుస్తారు

1) మహంకాళి 2) బతుకమ్మ

3) సమ్మక్క 4) సారక్క

40. 'జాతక కథలు' ఈ క్రింది వారిలో ఒకరికి సంబంధించినది

1) మహావీరుడు 2) గౌతమ బుద్ధుడు

3) ఏసుక్రీస్తు 4) రాముడు

41. అజంతాగుహలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?

1) ఆంధ్రప్రదేశ్ 2) మధ్యప్రదేశ్

3) కర్ణాటక 4) మహారాష్ట్ర

42. 'బాగ్' గుహలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి

1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్

3) తెలంగాణ 4) కర్ణాటక

43. 'గుయెర్నికా' సృష్టికర్త

1) డావిన్సీ 2) బ్రాక్

3) పికాసో 4) లక్ష్మాగౌడ్

44. ఇటీవల జరిగిన క్రికెట్ ప్రపంచకప్‌లో అద్వితీయంగా 'కప్'ను గెలుచుకున్న దేశం

1) న్యూజిలాండ్ 2) ఇంగ్లాండ్

3) ఆస్ట్రేలియా 4) భారత్

45. తెలంగాణా రాష్ట్ర పక్షి

1) రామచిలుక 2) నెమలి

3) పాలపిట్ట 4) హంస

46. 'ఎర్రకోట'ను ఎవరు నిర్మించారు?

1) అక్బర్ 2) జహంగీర్

3) షాజహాన్ 4) ఔరంగజేబు

47. ఉత్సవ విగ్రహాలను ఈ క్రింది వాటిలో ఒకేదానితో చేస్తారు

1) చెక్క 2) మట్టి

3) కంచు 4) బంగారం

48. తెలంగాణా తల్లి రూపశిల్పి ఎవరు?

1) శ్రీనివాసరెడ్డి 2) బి.వి.ఆర్. చారి

3) కాంతారెడ్డి 4) శివరామాచారి

49. 'గోల్కొండ కోట' ఎక్కడ కలదు?

1) హైదరాబాద్ 2) బీజాపూర్

3) బీదర్ 4) అహ్మద్ నగర్

50. వేయి స్థంభాల గుడి ఎక్కడ ఉంది?

1) హనుమకొండ 2) పాలంపేట్

3) యాదాద్రి 4) వేములవాడ

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

## తెలుగు సాహిత్య శాఖ, లలిత కళాపీఠం

## నమూనా ప్రశ్నాపత్రం

సమయం: 1 గంట మార్కులు: 100

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి

1. తెలుగులో ఆదికావ్యం ఏది?
   1) రామాయణం 2) భాగవతం
   3) మహాభారతం 4) బసవ పురాణం
2. నన్నయ ఎవరి ఆస్థానంలో ఉండేవాడు?
   1) కాకతీయులు 2) పల్లవులు
   3) రెడ్డిరాజులు 4) తూర్పు చాళుక్యులు
3. నన్నయను ఇలా పిలుస్తారు
   1) ఆదికవి 2) ఉభయకవి మిత్ర
   3) ఆంధ్రకవితా పితామహ 4) కవిసార్వభౌముడు
4. తిక్కన ఆంధ్రమహాభారతంలో ఎన్ని పర్వాలు తెనిగించాడు?
   1) రెండున్నర పర్వాలు 2) పదిహేను పర్వాలు
   3) తొమ్మిది పర్వాలు 4) పద్దెనిమిది పర్వాలు
5. తిక్కనకు ఉన్న బిరుదు ఏది?
   1) కవిసింహ 2) కవితావిశారద
   3) కవిబ్రహ్మ 4) కవికోకిల
6. కవిత్రయంలో మూడవవాడు ఎవరు?
   1) మారన 2) కేతన
   3) ఎర్రన 4) జక్కన
7. శ్రీమదాంధ్ర మహాభాగవతాన్ని తెలుగులో రచించినదెవరు?
   1) శ్రీనాథుడు 2) పోతనామాత్యుడు
   3) మంచెన 4) పాల్కురికి సోమన

8. శ్రీనాథుని కాలాన్ని ఏమని పిలుస్తారు?

1) ప్రబంధ యుగం
2) పురాణ యుగం
3) అనంతర ప్రబంధ యుగం
4) కావ్య యుగం

9. చంపూ కావ్యం అంటే ఏమిటి?

1) పద్యం గద్యంతో కూడినది
2) కేవలం పద్యంతోనే రచింపబడినది
3) కేవలయం గద్యంతోనే రచింపబడినది
4) పాత్రోచిత సంభాషణలతో కూడినది

10. శృంగార నైషధం రచించినదెవరు?

1) తిక్కన
2) నన్నెచోడుడు
3) నాచన సోముడు
4) శ్రీనాథుడు

11. 'శతకం'లో ఉండే పద్యాల సంఖ్య ఎంత?

1) ఎనిమిది
2) నూరు
3) నూట ఎనిమిది
4) యాభై

12. 'కుమార సంభవం' తెలుగులో రచించిన కవి ఎవరు?

1) బద్దెన
2) అనంతామాత్యుడు
3) నన్నెచోడ కవిరాజు
4) వెలిగందల నారయ

13. 'రంగనాథ రామాయణం' కర్త ఎవరు?

1) గోన బుద్ధారెడ్డి
2) నాచన సోముడు
3) ఎఱ్ఱాప్రెగడ
4) పాల్కురికి సోమన

14. 'ద్విపద' అంటే?

1) నాలుగు పాదాలు కలిగినది
2) రెండు పాదాలు కలిగినది
3) ఆరు పాదాలు కలిగినది
4) ఎనిమిది పాదాలు కలిగినది

15. అష్టదిగ్గజ కవులు అంటే ఎంతమంది?

1) పది మంది
2) ఎనిమిది మంది
3) అయిదు మంది
4) తొమ్మిది మంది

16. అల్లసాని పెద్దన రచించిన ప్రబంధమేది?

1) వసు చరిత్ర
2) రాజశేఖర చరిత్ర
3) మను చరిత్ర
4) నృసింహ పురాణం

17. ద్వర్థి కావ్యం అంటే ఏమిటి?

1) ఒకే అర్థాన్ని స్ఫురింపజేసేది
2) రెండు అర్థాలు వచ్చేది
3) మూడు అర్థాలు చెప్పేది
4) నాలుగు అర్థాలు తెలిపేది

18. 'విజయ విలాసం' రచించిన దెవరు?

1) చేమకూర వెంకటకవి 2) నంది తిమ్మన

3) రామరాజభూషణుడు 4) పింగళి సూరన

19. 'సాహితీ సమరాంగణ సార్వభౌముడు' అనే బిరుదు ఎవరిది?

1) రాజరాజ నరేంద్రుడు 2) మనుమసిద్ధి

3) గణపతిదేవ చక్రవర్తి 4) శ్రీకృష్ణదేవరాయలు

20. 'దేశభాషలందు తెలుగు లెస్స' – అని అన్నదెవరు?

1) శ్రీనాథుడు 2) శ్రీకృష్ణదేవరాయలు

3) ప్రౌఢదేవరాయలు 4) వేమారెడ్డి

21. ''దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్'' అని అన్నదెవరు?

1) కందుకూరి వీరేశలింగంపంతులు 2) గిడుగు రామమూర్తి పంతులు

3) గురజాడ అప్పారావు పంతులు 4) జయంతి రామయ్య పంతులు

22. ''ఏ దేశమేగినా ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని'' అని అన్నదెవరు?

1) దువ్వూరి రామిరెడ్డి 2) కట్టమంచి రామలింగారెడ్డి

3) దేవులపల్లి కృష్ణశాస్త్రి 4) రాయప్రోలు సుబ్బారావు

23. 'ముత్యాల సరాలు' అంటే ఏమిటి?

1) ముత్యాల దండ 2) ముత్యపు చిప్ప

3) ఒక కొత్త గేయఛందస్సు 4) తరువోజ

24. 'కన్యాశుల్కం' నాటకాన్ని రాసిందెవరు?

1) శ్రీశ్రీ 2) గురజాడ

3) రాయప్రోలు 4) దాశరథి

25. శ్రీశ్రీ రచించిన మహాకావ్యం పేరేమిటి?

1) మహాప్రస్థానం 2) మరో ప్రపంచం

3) మహాసంకల్పం 4) మరో లోకం

26. 'భావకవితా యుగ చక్రవర్తి' అని ఎవరిని పిలుస్తారు?

1) నాయని సుబ్బారావు 2) దేవులపల్లి కృష్ణశాస్త్రి

3) నండూరి సుబ్బారావు 4) పింగళి – కాటూరి

27. 'అభ్యుదయ కవితా యుగకర్త' ఎవరు?

1) శ్రీరంగం నారాయణ బాబు 2) శ్రీరంగం శ్రీనివాసరావు
3) ముద్దుకృష్ణ 4) పఠాభి

28. 'కృషీవలుడు' కావ్యాన్ని రచించిందెవరు?

1) కట్టమంచి రామలింగారెడ్డి 2) కుందుర్తి ఆంజనేయులు
3) దువ్వూరి రామిరెడ్డి 4) ఉన్నవ లక్ష్మీనారాయణ

29. తెలుగులో మొదటిసారిగా జ్ఞానపీఠ అవార్డు వచ్చిన కావ్యమేది?

1) ఆధ్యాత్మ రామాయణం 2) రంగనాథ రామాయణం
3) నిర్వచనోత్తర రామాయణం 4) రామాయణ కల్పవృక్షం

30. 'వచన కవితా పితామహుడు' అని ఎవరిని అంటారు?

1) కుందుర్తి 2) ఏల్చూరి
3) బెల్లంకొండ 4) ముద్దుకృష్ణ

31. 'ఆంధ్ర కవితా పితామహుడు' అని ఎవరిని అంటారు?

1) మాదయగారి మల్లన 2) ధూర్జటి
3) అయ్యలరాజు రామభద్రుడు 4) అల్లసాని పెద్దనామాత్యుడు

32. 'పదకవితా పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు?

1) అల్లసాని పెద్దన 2) కుందుర్తి ఆంజనేయులు
3) అన్నమాచార్యుడు 4) త్యాగయ్య

33. తెలుగులో తొలికథ రాసిందెవరు?

1) గురజాడ అప్పారావు 2) భండారు అచ్చమాంబ
3) సాంఖ్యాయన శర్మ 4) కందుకూరి

34. వ్యావహారిక భాషోద్యమాన్ని నడిపిందెవరు?

1) కందుకూరి వీరేశలింగం పంతులు 2) గిడుగు రామమూర్తి పంతులు
3) చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు 4) గురజాడ అప్పారావు పంతులు

35. తెలుగులో తొలి నవల ఏది?

1) రంగరాజ చరిత్ర 2) రాజశేఖర చరిత్ర
3) సీజర్ చరిత్ర 4) భోజరాజు చరిత్ర

36. 'మాలపల్లి' నవల రాసిందెవరు?

1) అడవి బాపిరాజు  2) గోపీచంద్
3) ఉన్నవ లక్ష్మీనారాయణ  4) రావిశాస్త్రి

37. 'కరుణశ్రీ' కలం పేరుగా కలిగిన కవి ఎవరు?

1) మధునాపంతుల సత్యానారాయణ శాస్త్రి  2) జంధ్యాల పాపయ్య శాస్త్రి
3) జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి  4) వేలూరి శివరామశాస్త్రి

38. ఆధునిక తెలుగు సాహిత్యంలో స్త్రీ వాదం మొదలయిందెప్పుడు?

1) 1975  2) 1980
3) 1935  4) 1925

39. తెలుగు ఆధునిక సాహిత్యంలో దళిత వాదం తలెత్తిందెప్పుడు?

1) 1980  2) 1985
3) 1990  4) 2000

40. ఈ కింది వారిలో విప్లవకవి ఎవరు ?

1) అనిసెట్టి  2) నగ్నముని
3) వరవరరావు  4) సినారె

41. అంతర్జాతీయ స్థాయిలో బహుమతి పొందిన తెలుగు కథ ఏది?

1) దిద్దుబాటు  2) గాలివాన
3) ధనత్రయోదశి  4) యజ్ఞం

42. 'శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం' స్థాపకులలో ముఖ్యులెవరు?

1) మాదిరాజు రంగారావు  2) రావిచెట్టు రంగారావు
3) మాడపాటి హనుమంతరావు  4) కొమఱ్ఱాజు లక్ష్మణ రావు

43. 'గోలకొండ' పత్రికను నడిపిందెవరు?

1) దేవులపల్లి రామానుజరావు  2) సురవరం ప్రతాపరెడ్డి
3) కోదాటి నారాయణరావు  4) వందేమాతరం రామచంద్రరావు

44. కాళోజీ నారాయణరావు రాసిన గ్రంథం

1) నా గొడవ  2) ప్రజల మనిషి
3) అగ్నిధార  4) నడక నా తల్లి

45. 'నాగార్జున సాగరం' గేయకావ్యాన్ని రచించిందెవరు?

1) వానమామలై వరదాచార్యులు
2) అనుముల కృష్ణమూర్తి
3) డాక్టర్ సి. నారాయణరెడ్డి
4) అనుమాండ్ల భూమయ్య

46. ''నిజాం రాజు తరతరాల బూజు'' అన్నదెవరు?

1) దాశరథి రంగాచార్య
2) దాశరథి కృష్ణమాచార్య
3) కోవెల సుప్రసన్నాచార్య
4) కోవెల సంపత్కుమారాచార్య

47. తెలంగాణలో ప్రముఖ ఉర్దూ కవి ఎవరు?

1) మగ్దూం మొహియుద్దీన్
2) ఖదర్ వలీ
3) జాఫర్ అలీఖాన్
4) ఉస్మాన్ అలీఖాన్

48. 'గంగూ' నవలాకర్త ఎవరు?

1) అంపశయ్య నవీన్
2) కాలువ మల్లయ్య
3) అల్లం రాజయ్య
4) వట్టికోట ఆళ్వారుస్వామి

49. తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులెవరు?

1) నాళేశ్వరం శంకరం
2) నందిని సిధారెడ్డి
3) ఎల్లూరి శివారెడ్డి
4) కె. శివారెడ్డి

50. తెలుగులో తొలి జానపద పరిశోధకులెవరు?

1) బిరుదురాజు రామరాజు
2) నాయని కృష్ణకుమారి
3) ఆర్వీఎస్ సుందరం
4) చింతపల్లి వసుంధరాదేవి

51. పటం కథలపై పరిశోధన చేసినవారు

1) ఆర్వీఎస్ సుందరం
2) బిరుదురాజు రామరాజు
3) డాక్టర్ గడ్డం వెంకన్న
4) నాయని కృష్ణకుమారి

52. కొంగవాలు కత్తి రచయిత

1) రాజు
2) డాక్టర్ గడ్డం మోహన్ రావు
3) సంహోజు వేణు
4) బాలయ్య

53. 'ఫోక్ లోర్' అనే పదాన్ని రూపొందించిన వారు

1) హడ్సన్
2) ఫ్రాస్ట్
3) జేథాంస్
4) డార్సన్

54. జానపద విజ్ఞానంలో సాంఘిక ఆచారాలలోకి చేరేవి

1) వృత్తులు
2) భౌతిక సంస్కృతి
3) ప్రదర్శన కళలు
4) వేడుకలు, జాతరలు

55. యక్షగానం, బుర్రకథలు, భజనలు, పులివేషాలు – వీటినేమంటారు?

1) శాస్త్రీయ ప్రదర్శనకళలు
2) జానపద ఆహార్యకళలు
3) జానపద ఆచారకళలు
4) జానపదకళలు

56. ప్రహేళికఛాయలున్న పదాలు వేటికిందకు వస్తాయి?

1) మార్గ
2) దేశి
3) శాస్త్రీయ
4) ఏవీ కావు

57. 'సామెత లేని మాట ఆమెతలేని ఇల్లు' అంటే

1) పదం
2) సామెత
3) పొడుపుకథ
4) జాతీయం

58. మాత పురాణం పరిశోధకులు

1) రుక్ముద్దీన్
2) కృష్ణకుమారి
3) మాదిరెడ్డి అండమ్మ
4) సావిత్రి

59. తెలుగులో పురాగాధలు గ్రంథ రచయిత

1) కేశవులు
2) వెంకన్న
3) రావి ప్రేమలత
4) సుందరం

60. గోండుల నృత్యం

1) కూచిపూడి
2) భామాకలాపం
3) కథక్
4) గుసాడి

61. అత్యసంధిలో అత్తు అంటే ఏమిటి?

1) హ్రస్వ అకారము
2) బహుళము
3) ఆమ్రేడితము
4) యడాగమం

62. తత్సమము, దేశ్యములను ఏమంటారు?

1) ఆదేశము 2) జేపవిభక్తికం

3) పదము 4) సంధి

63. విశేషణాలు ఏ కోవలోకి వస్తాయి?

1) అక్షరాలు 2) సంధి

3) భాషాభాగాలు 4) ఆదేశాలు

64. అందున్, నన్ ఏ విభక్తి

1) ప్రథమ 2) పంచమ

3) తృతీయ 4) సప్తమి

65. హ్రస్వ ఉకారమును ఏమంటారు?

1) చిత్తు 2) సత్

3) ఉత్తు 4) విత్తు

66. ఆదేశ సంధి

1) గుణసంధి 2) గసడదవాదేశం

3) ఆమ్రేడితం 4) ఉకార సంధి

67. కారకాలు ఎన్ని రకాలు?

1) 2 2) 5

3) 6 4) 8

68. దుష్ట సమాసాలు అంటే

1) తెలుగు పదములు చేర్చి కూర్చబడినవి 2) తెలుగు పదములు లేనివి

3) సంస్కృత తెలుగు పదములు కలిసినవి 4) ఏవీ కావు

69. 'ఆడుట' అనే పదం

1) కారకమా 2) తద్దితమా

3) కర్మధారయమా 4) కృదంతమా

70. క్రియాపదములపై వచ్చు సంధి

| | | | |
|---|---|---|---|
| 1) | ఇత్త్వ సంధి | 2) | గుణసంధి |
| 3) | యడాగమ సంధి | 4) | అత్త్వ సంధి |

71. తెలుగులో ఛందోవికాస గ్రంథ రచయిత

| | | | |
|---|---|---|---|
| 1) | అప్పకవి | 2) | అనంతుడు |
| 3) | ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య | 4) | ఆచార్య రవ్వా శ్రీహరి |

72. ఆది మూడు లఘువులు అంతంలో గురువు వచ్చే గుణం

| | | | |
|---|---|---|---|
| 1) | సగణం | 2) | నగణం |
| 3) | హగణం | 4) | తగణం |

73. అనుప్రాసము

| | | | |
|---|---|---|---|
| 1) | షడ్విధ ప్రాసములలో ఒకటి | 2) | ప్రాస |
| 3) | అంత్యప్రాస | 4) | దుష్కరప్రాస |

74. స బ ర న మ య వ

| | | | |
|---|---|---|---|
| 1) | ఉత్పలమాల | 2) | మాలినీవృత్తం |
| 3) | మధ్యాక్కర | 4) | మత్తేభం |

75. ర స జ జ భర యతి స్థానం మత్తకోకిల యతిస్థానం

| | | | |
|---|---|---|---|
| 1) | 10 | 2) | 9 |
| 3) | 11 | 4) | 14 |

76. కవిరాజు విరాజిత వృత్తంలో యతి ఎన్నిసార్లు వస్తుంది?

| | | | |
|---|---|---|---|
| 1) | 4 | 2) | 6 |
| 3) | 9 | 4) | 3 |

77. లయగ్రా హి వృత్తంలో పాదాక్షరాలు

| | | | |
|---|---|---|---|
| 1) | 26 | 2) | 30 |
| 3) | 16 | 4) | 24 |

78. ఇన గణ త్రయంబు ఇంద్ర ద్వయంబు

1) ఉత్పలమాల 2) కందం

3) ఆటవెలది 4) సీసం

79. 'ముత్యాల సరాలు' రూపొందించినవారు

1) ఆరుద్ర 2) ఇరివెంటి కృష్ణమూర్తి

3) సినారే 4) గురజాడ అప్పారావు

80. కందము

1) జాతి పద్యము 2) వృత్తము

3) ఉపజాతి పద్యము 4) ఏవీ కావు

81. వృత్యానుప్రాసము

1) అర్థాలంకారం 2) శబ్దాలంకారం

3) అలంకారం కాదు 4) ఛేకాలంకారం

82. 'లేమా ! దనుజుల గెలువగలేమా'లో ఉన్న అలంకారం

1) శబ్దాలంకారం 2) అర్థాలంకారం

3) యమకం 4) ఉపమాలంకారం

83. ఉపమేయమునకు ఉపమానంతో అభేదం చెపితే అది ఏ అలంకారం?

1) శబ్దాలంకారం 2) రూపకాలంకారం

3) విరోధభాసాలంకారం 4) ఉత్ప్రేక్షాలంకారం

84. 'స్వభావోక్తి' అంటే

1) జాతి గుణ క్రియాదులు ఉన్నది ఉన్నట్లు చెప్పేది

2) అభేదం చెప్పేది

3) అలంకారం లేనిది

4) శబ్దాలంకారం

85. బింబ ప్రతిబింబ భావమున్న అలంకారం

1) లాటానుప్రాస 2) రూపక

3) ఉత్ప్రేక్ష 4) దృష్టాంతలంకారం

86. విరోధములైన కార్యాలు చెపితే అది ఏ అలంకారం?

1) ఉపమ　　2) ఉత్ప్రేక్ష

3) రూపక　　4) విషమాలంకారం

87. 'కమలాక్షునర్చించు కరములు కరములు' ఏ అలంకారం?

1) ఉత్ప్రేక్ష　　2) విషమ

3) లాటానుప్రాస　　4) అంత్యానుప్రాస

88. అంత్యప్రాసల పాటలకర్తగా ప్రఖ్యాతమైనవారు

1) వేటూరి　　2) ఆరు

3) కోవెల సుప్రసన్న　　4) ఆత్రేయ

89. 'గోదారి గట్టుంది' సినిమా పాటలోగల అలంకారం

1) ఉపమ　　2) రూపక

3) విరోధభాస　　4) ముక్తపదగ్రస్తం

90. అలంకార గ్రంథాన్ని ఏమంటారు?

1) లక్షణ గ్రంథం　　2) ఛందోగ్రంథం

3) కావ్య గ్రంథం　　4) ప్రబంధ గ్రంథం

91. అర్థవంతమైన ధ్వనుల సమాహారాన్ని ఏమంటారు?

1) వాక్యం　　2) పదం

3) భాష　　4) ధ్వని

92. భాషా వికాసం దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) భౌగోళిక పరిస్థితులపైన　　2) వ్యక్తుల మధ్య ఉండే సంబంధాలపైన

3) కాలంలో మార్పులపైన　　4) భాషావేత్తల సిద్ధాంతాలపైన

93. 'వినాశనానికి దారి తీసే ఏ భాషా నిలువదు' అన్నది

1) గంటిజోగి సోమయాజి　　2) భద్రిరాజు కృష్ణమూర్తి

3) పిఎస్ సుబ్రహ్మణ్యం　　4) జీన్ ఏట్చిసన్

94. ముళ్ళపూడి 'బుడుగు' భాష

1) సనాతనం 2) అధునాతనం

3) వినూత్నం 4) ఏవీ కావు

95. ప్రారంభించుచున్నాడు

1) భూతార్థకం 2) వర్తమానార్థకం

3) క్రియార్థకం 4) భవిష్యర్థకం

96. క్రియపైన 'అట' వచ్చి చేరితే

1) అర్థకక్రియ 2) కిలార్థకక్రియ

3) విద్యార్థకక్రియ 4) కర్మణీవాక్యం

97. 'పత్రికలచే' ఏ విభక్తి?

1) ద్వితీయ 2) తృతీయ

3) పంచమి 4) సప్తమి

98. ఆచ్చిక, తత్సమ శబ్దాలు ఏలా ఏర్పడతాయి?

1) భాషల పరస్పర విలీనం వలన 2) భాషల మధ్య విభేదాల వలన

3) భాషలో వచ్చిన మార్పుల వలన 4) ఏవీ కావు

99. చెన్నబసవ పురాణంలో ప్రయోగించిన తెలంగాణ పదం

1) నడిరేయి 2) నిశిరేయి

3) అర్థమరాతిరి 4) కాలరాత్రి

100. 'అటిక' అంటే

1) మట్టిపాత్ర 2) రాగిపాత్ర

3) కంచుపాత్ర 4) వెడల్పుమూతి గల మట్టిపాత్ర

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

## కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం శాఖ, సామాజిక తదితర శాస్త్రాల పీఠం

## నమూనా ప్రశ్నాపత్రం

సమయం: 1 గంట మార్కులు: 100

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి

20. సుమతీ శతకం రచించిన కవి?
    1) మారయకవి 2) బద్దెన
    3) ధూర్జటి 4) సుమతి గోపరాజు

21. పాల్కురికి సోమన రచించిన పురాణం?
    1) నారదీయపురాణం 2) బసవ పురాణం
    3) సోమనాథ చరితం 4) స్కాందపురాణం

22. స్తంభాకార నీడపడే పురాతన ఛాయా సోమేశ్వరాలయం ఎక్కడ ఉంది?
    1) ఓరుగల్లు 2) పానగల్లు
    3) కాళేశ్వరం 4) పాల్వంచ

23. రణథంబోర్ జాతీయ పార్కు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) ఉత్తర ప్రదేశ్
    3) రాజస్థాన్ 4) మధ్య ప్రదేశ్

24. సీరం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఏ నగరంలో ఉంది?
    1) అహ్మదాబాద్ 2) పూణె
    3) బెంగళూరు 4) ఢిల్లీ

25. ప్రస్తుత కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి?
    1) పియూష్ గోయల్ 2) నరేంద్రసింగ్ తోమర్
    3) జయశంకర్ 4) గిరిరాజ్ సింగ్

26. మన దేశ గణతంత్ర దినోత్సవాలకు 2021లో ముఖ్య అతిథిగా హాజరుకానున్న విదేశీ ప్రముఖుడు ఎవరు?
    1) జోబైడెన్ 2) బొరిస్ జాన్సన్
    3) ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ 4) మహింద రాజపక్స

27. మిజోరం రాష్ట్ర రాజధాని?

1) ఇటానగర్ 2) కోహిమా

3) ఐజ్వాల్ 4) అగర్తల

28. వరల్డ్ ఎకనమిక్ ఫొరం 2021 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?

1) ఇండోనేషియా 2) ఇండియా

3) సౌత్ కొరియా 4) సింగపూర్

29. ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని జరుపుకునే తేదీ?

1) మార్చి 8 2) డిసెంబర్ 10

3) నవంబర్ 9 4) ఆగస్టు 7

30. కింద వాటిలో సార్క్ దేశాల జాబితాలో లేనిది

1) ఆఫ్ఘనిస్తాన్ 2) మల్దీవులు

3) భూటాన్ 4) మయన్మార్

31. భారతదేశపు తొలి బులియన్ ఇండెక్స్

1) బుల్డెక్స్ 2) సెన్సెక్స్

3) నిఫ్టి 4) నాస్డాక్

32. ఆసియాలోకెల్లా అతిపెద్ద రేవా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏ రాష్ట్రంలో ఉంది

1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్

3) రాజస్థాన్ 4) ఒరిస్సా

33. భారతదేశం వెలుపల తొలి యోగా విశ్వవిద్యాలయం ఎక్కడ ఏర్పాటైంది.

1) ఖాట్మండు 2) న్యూయార్క్

3) లండన్ 4) లాస్ ఏంజిల్స్

34. జాతీయ క్రీడాదినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు.

1) ఆగష్టు 29 2) సెప్టెంబరు 15

3) మార్చి 8 4) జూలై 13

35. ప్రస్తుత రిజర్వుబ్యాంకు గవర్నర్?

1) శక్తికాంతదాస్ 2) రఘురామ్ రాజన్

3) ఊర్జిత్ పటేల్ 4) రాజీవ్ రంజన్

36. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ ?

1) రాజీవ్ కుమార్ 2) కె. కె. వేణుగోపాల్
3) మహేష్ మనోహర్ 4) ప్రదీప్ జోషి

37. ఇస్రో అధిపతి?

1) కె. శివన్ 2) ఎం. పళనియప్పన్
3) డి. మురుగన్ 4) వడివేలు శేఖరన్

38. ఈజిప్టు రాజధాని?

1) జకార్తా 2) కెయిరో
3) ఒట్టావా 4) కోపెన్ హాగన్

20. అలహాబాద్ బ్యాంక్ బ్రాంచీలు ఏ బ్యాంకు బ్రాంచీలుగా కొత్తగా పరిగణనలోకి వచ్చాయి.

1) సిండికేట్ బ్యాంక్ 2) పంజాబ్ నేషనల్ బ్యాంక్
3) యూనియన్ బ్యంక్ ఆఫ్ ఇండియా 4) ఇండియన్ బ్యాంక్

21. ఈనాడు దినపత్రిక మొదట ఎక్కడ నుండి ప్రచురింపబడింది.

1) హైదరాబాదు 2) విజయవాడ
3) విశాఖపట్నం 4) తిరుపతి

22. శ్రీహరి కోట ఏ జిల్లాలో ఉన్నది?

1) ప్రకాశం జిల్లా 2) శ్రీ పొటి శ్రీరాములు నెల్లూరు జిల్లా
3) అనంతపురం జిల్లా 4) విశాఖపట్నం జిల్లా

23. ఈ సంవత్సరానికి రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డు పొందిన క్రికెట్ క్రీడాకారుడు

1) రోహిత్ శర్మ 2) అజయ్ జడేజా
3) కె.ఎల్. రాహుల్ 4) యువరాజ్ సింగ్

24. సంపాదకీయం పైన తమసోమా జ్యోతిర్గమయ అన్న నినాదాన్ని ప్రచురిస్తున్న దినపత్రిక

1) ఈనాడు 2) సాక్షి
3) ఆంధ్రజ్యోతి 4) ఆంధ్రప్రభ

25. ఇండియా గేట్ పేరుతో వారం వారం కాలమ్ను ప్రచురిస్తున్న దినపత్రిక

1) ఈనాడు 2) ఆంధ్రజ్యోతి
3) ఆంధ్రప్రభ 4) సాక్షి

26. బీమా కవచంతో పంటనష్టాల నుంచి రైతులకు రక్షణ కల్పించే కేంద్రప్రభుత్వ పథకం

1) ప్రధానమంత్రి కిసాన్ బీమా యోజన  2) ప్రధానమంత్రి కిసాన్ పరియోజన
3) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన  4) ప్రధానమంత్రి కిసాన్ కల్యాణ్ బీమా యోజన

27. సెపియన్ బయోసైన్సెస్ పేరుతో బయో బ్యాంకు ఎక్కడ ఉన్నది

1) పూణె  2) అహ్మదాబాద్
3) హైదరాబాదు  4) బెంగళూరు

28. ఈ ఏడాది ప్రకటించిన గ్లోబిన్ క్లైమేట్ ఛేంజ్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (సిసిపిఐ) లో ఇండియా ఏ స్థానంలో ఉంది?

1) 8వ స్థానం  2) 12వ స్థానం
3) 5వ స్థానం  4) 10వ స్థానం

29. ప్రపంచ క్విజింగ్ ఛాంపియన్ షిప్ –2020 విజేత

1) అవ్వారవికాంత్  2) కె.వి. మనోహర్
3) డేనియల్ వినోద్  4) సి. మహేశ్వరన్

30. భారత రక్షణ పరిశోధన సంస్థ ఛైర్మన్

1) వినోద్ అగర్వాల్  2) ఎన్.వి. ఆచార్య
3) సతీష్ రెడ్డి  4) మనోహర్ రెడ్డి

31. భరతనాట్యం ఏ రాష్ట్రానికి సంబంధించినది

1) ఆంధ్రప్రదేశ్  2) తమిళనాడు
3) కర్ణాటకం  4) కేరళ

32. ఎంటమాలజీ అనేది

1) మానవ ప్రవర్తన అధ్యయన శాస్త్రం  2) పదాల పుట్టుక అధ్యయన శాస్త్రం
3) గ్రహగమన అధ్యయన శాస్త్రం  4) కీటకాల అధ్యయనశాస్త్రం

33. పిడిఎఫ్ పూర్తి రూపం ఏమిటి

1) ప్రింటెడ్ డాక్యుమెంట్ ఫార్మట్  2) పోర్టబుల్ డాక్యుమెంట్ ఫార్మట్
3) పేయబుల్ డాక్యుమెంట్ ఫార్మట్  4) ప్రింటెడ్ డెస్క్ టాప్ ఫార్మట్

34. మహాత్మాగాంధీ ప్రారంభించిన పత్రిక ఏది?

1) నవజీవన్  2) సత్యదూత
3) సత్యవాణి  4) నవసమాజ్

35. కోవిడ్ నిరోధానాకి ఆస్ట్రాజెనెకా, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన వాక్సిన్ పేరు

1) కోవిషీల్డ్  2) కోవాక్సిన్
3) కొవివాల్  4) కొవికాల్

36. క్రిందివారిలో ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ ఈ ఏటి మేటి వ్యక్తులుగా నిలిచిన వారు ఎవరు?

| | | | |
|---|---|---|---|
| 1) | జోబైడెన్ | 2) | కమలా హారిస్ |
| 3) | నరేంద్రమోదీ | 4) | జీ జింపింగ్ |

37. అంతర్జాతీయ బర్డ్ ఫెస్టివల్ 2021లో ఎక్కడ జరగనుంది.

| | | | |
|---|---|---|---|
| 1) | అహ్మదాబాద్ | 2) | వారణాసి |
| 3) | హైదరాబాదు | 4) | గోరఖ్ పూర్ |

38. రైళ్లలో మహిళా ప్రయాణికులకు భద్రత నిర్ధారించడానికి భారతీయ రైల్వే దేనిని ప్రారంభించింది?

| | | | |
|---|---|---|---|
| 1) | మేరా దోస్త్ | 2) | మేరీ సఖీ |
| 3) | మేరా మిత్ర | 4) | మేరీసహేలి |

39. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్–2020 అవార్డు గెలుచుకున్న మొదటి భారతీయ మహిళ

| | | | |
|---|---|---|---|
| 1) | సీమాగుప్త | 2) | నిహాల్ సరిన్ |
| 3) | ఐశ్వర్యశ్రీధర్ | 4) | సునీతా కృష్ణన్ |

40. దేశంలో మొట్ట మొదటి మల్టీమోడల్ లాజిస్టక్ పార్క్ (ఎం.ఎం.ఎల్.పి)ను ఏ రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1) | అస్సాం | 2) | తెలంగాణ |
| 3) | ఆంధ్రప్రదేశ్ | 4) | గుజరాత్ |

41. నూతన పార్లమెంటు భవన నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడు శంకుస్థాపన చేశారు.

| | | | |
|---|---|---|---|
| 1) | డిసెంబర్ 5 | 2) | డిసెంబర్ 10 |
| 3) | డిసెంబర్ 15 | 4) | డిసెంబర్ 12 |

42. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునే తేదీ

| | | | |
|---|---|---|---|
| 1) | నవంబర్ 12 | 2) | నవంబర్ 26 |
| 3) | జనవరి 26 | 4) | మార్చి 14 |

43. విద్యాహక్కు

| | | | |
|---|---|---|---|
| 1) | ఆర్టికల్ 19 (ఎ) | 2) | ఆర్టికల్ 21 (ఎ) |
| 3) | ఆర్టికల్ 14 (ఎ) | 4) | ఆర్టికల్ |

44. రాజ్యాంగంలోని సమానత్వ హక్కు

| | | | |
|---|---|---|---|
| 1) | ఆర్టికల్ 14 | 2) | ఆర్టికల్ 16 |
| 3) | ఆర్టికల్ 20 | 4) | ఆర్టికల్ 21 |

45. ఇటీవల మరణించిన ప్రముఖకవి, జర్నలిస్టు దేవిప్రియ వివిధ పత్రికలలో నిర్వహించిన కార్టూన్ కవితలు.

1) రన్నింగ్ కామెంట్రీ
2) ఫన్నింగ్ ట్యూన్స్
3) రన్నింగ్ పొయెట్రీ
4) పొయెటిక్ ట్యూన్స్

**ఈ కింది పుస్తకాల రచయితలను గుర్తించండి**

46. ఆంధ్రుల సాంఘిక చరిత్రను రచించినవారు?

1) వట్టికోట ఆళ్వారు స్వామి
2) అడివి బాపిరాజు
3) సురవరం ప్రతాపరెడ్డి
4) దాశరథి రంగాచార్య

47. కర్పూర వసంతరాయల రచయిత

1) దాశరథి కృష్ణమాచార్య
2) డాక్టర్ సి. నారాయణ రెడ్డి
3) శివారెడ్డి
4) వానమామలై వరదాచార్యులు

48. యాది పుస్తకాన్ని రచించినవారు

1) సామల సదాశివ
2) కాళోజీనారాయణరావు
3) డాక్టర్ సి. నారాయణరెడ్డి
4) దాశరథి రంగాచార్య

49. నా గొడవ – రచయిత

1) కాళ్లకూరి నారాయణరావు
2) కాళోజీ నారాయణరావు
3) సుద్దాల హనుమంతు
4) సామల సదాశివ

50. పెన్నేటి పాట రచయిత

1) విద్వాన్ విశ్వం
2) సురవరం ప్రతాపరెడ్డి
3) దేవులపల్లి రామానుజరావు
4) సి. నారాయణ రెడ్డి

**ఈ కింది సంక్షిప్తాలను విస్తరించండి**

51. NITI

1) National Institution for Transforming India
2) National Institution for Transmission India
3) National Institution for Tracking India
4) National Information for Tracking India

52. ATM

1) Automated Teller Machine
2) Automatic Teller Machine
3) Auto Transfer Machine
4) Auto Telemetric Machine

53. ICMR

1) Indian council of Modern research
2) Indian council of Medical research
3) Indian council for Modern Railway
4) Indian council for Modern Reactors

54. CCMB

1) Centre for Cellular & Molecular Biology
2) Centre of Cell & Molecule Biology
3) Centre for Cellular & Medicinal Biology
4) Centre for Cellular & Modern Biology

55. PIB

1) Press Information Bureau
2) Press International Bureau
3) Print International Bureau
4) Print Information Bureau

**ఈ కింది వార్తల్లో వ్యక్తి / ప్రదేశానికి సంబంధించిన సరైన సమాధానాలు గుర్తించండి**

56. గుత్తా సుఖేందర్ రెడ్డి

1) తెలంగాణ శాసనమండలి ఛైర్మన్
2) తెలంగాణ శాసనసభ స్పీకర్
3 ) తెలంగాణ ఆర్టీసి ఛైర్మన్
4 ) తెలంగాణ కార్మిక శాఖ మంత్రి

57. తిగుళ్ల కృష్ణమూర్తి

1) ఆంధ్రప్రభ దినపత్రిక సంపాదకులు

2) నవ తెలంగాణ సంపాదకులు

3 ) నమస్తే తెలంగాణ సంపాదకులు

4 ) మన తెలంగాణ సంపాదకులు

58. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు దత్తత తీసుకున్న గ్రామం

1) ఇస్నాపూర్

2) వాసాల మర్రి

3 ) చందుపేట

4 ) వీరన్నపల్లి

59. కె. నారాయణ స్వామి

1) ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి

2) నాబార్డ్ ఛైర్మన్

3 ) ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి ఛైర్మన్

4 ) కృష్ణా జలవనరుల బోర్డు ఛైర్మన్

60. ధర్మేగౌడ్

1) కర్ణాటక విధానపరిషత్తు సభాపతి

2) కర్ణాటక విధానపరిషత్తు ఉపసభాపతి

3 ) కర్ణాటక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

4 ) కర్ణాటక ఆర్థిక శాఖమంత్రి

**ఈ కింది మాటలకు అర్థాలను గుర్తించండి**

61. ఉదాసీనత

1) ఉత్సాహం 2) ఉపయోగం

3) నిర్లిప్తత 4) ప్రోత్సాహం

62. కృపాణం

1) దయచూపడం 2) కత్తి

3) కరుణ 4) ప్రాణాపాయం

63. కడగండ్లు

1) కష్టాలు 2) కాలువ

3) చిట్టచివర 4) బండరాళ్ళు

64. చిత్తం

1) ఉత్తరం 2) గొడుగు

3) ఆశ 4) మనస్సు

65. భాసిల్లు

1) ప్రకాశించు 2) మంచి భాష

3) భయపెట్టు 4) ఇంటిపై కప్పు

**ఈ కింది పదాలకు వ్యతిరేక అర్థాలను గుర్తించండి**

66. పురోగతి

1) ఉన్నతి 2) తిరోగతి

3) అభ్యున్నతి 4) ఆసక్తి

67. ఆసక్తి

1) అనాశక్తి 2) అనాసక్తి

3) శక్తి 4) ఉత్సాహం

68. శీఘ్రం

1) తక్షణం 2) వెంటనే

3) ఆలస్యం 4) ఆగ్రహం

69. అప్రియం

1) అనాలోచితం 2) ప్రియం

3) ప్రేరణ 4) అప్రమేయం

70. దుర్లభము

1) సంక్లిష్టము 2) సులభము

3) సహేతుకము 4) దుర్నీతి

**ఈ కింది వాక్యాలను తెలుగులోకి అనువదించండి**

71. Belittle

1) తక్కువచేసి చూపించు
2) ఎక్కువగా ఉండు
3) కరిగిపోవు
4) కనిపించకుండా పోవు

72. Cessation

1) తాత్కాలిక విరమణ
2) తక్షణ ఉపశమనం
3) తరుగుదల
4) తయారీ

73. Backlash

1) అనుభవ సారం
2) అనుకూల స్పందన
3) ప్రతికూల స్పందన
4) నల్లటి మేఘం

74. Brevity

1) సమన్వయం
2) అనుసంధానం
3) క్లుప్తత
4) ధైర్యసాహసాలు

75. evade

1) సంక్షోభం
2) వ్యతిరేకత
3) సమన్వయం
4) తప్పించుకొని దూరంగా ఉండు

**తెలుగు జాతీయాలు, సామెతలకు అర్థాలు గుర్తించండి**

76. గోడకేసిన సున్నం

1) అందమైన
2) తిరిగిరానిది
3) తెల్లటి
4) సమృద్ధి

77. చచ్చినపాము

1) ఏమీ చేయలేని స్థితి
2) ప్రాణప్రదమైన
3) పనికిమాలిన
4) పగలేని

78. నీళ్ళు నములు

1) ఆకలి
2) సందేహించు
3) అజీర్ణం
4) అత్యవసరం

79. కోడిమెదడు

1) సమయస్ఫూర్తిగల 2) చురుకైన

3) మతిలేకపోవు 4) తెలివైన

80. చుక్కతెగిపడ్డట్టు

1) కిందపడు 2) ఆకస్మికంగా

3) నిదానంగా 4) అంధకారం

**ఈ కింది తెలుగు అంశం ఆధారంగా రూపొందించిన ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి**

డాక్టర్ సామల సదాశివ బహుభాషావేత్త. సంస్కృతం, హిందీ, ఆంగ్లం , ఉర్దూ, పార్శీ, మరాఠీ భాషలలో వీరు పండితులు, సంగీత సాహిత్యాలలోఅనన్యమైన పాండిత్యం గలవారు.

వారు రాసిన సంగీత ప్రధానమైన 'స్వరలయలు' గ్రంథానికే కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. సదాశివ ఉర్దూ, పారశీ , హిందీ, మరాఠీ భాషా సాహిత్యాలను తెలుగువారికి పరిచయం చేసినారు. ముఖ్యంగా వారు రాసిన ఉర్దూ సాహిత్య చరిత్ర ఉర్దూకవుల కవితా సామగ్రి, పార్శీకవుల ప్రసక్తి వంటి గ్రంథాలు ప్రామాణికమైనవి. వారు విమర్శకులు ప్రశంసలందుకున్నారు. ఈ గ్రంథాలు ఈనాడు తెలుగులో గజళ్లు రాస్తున్నవారికి మార్గదర్శకాలుగా ఉన్నాయనడం అతిశయోక్తి కాదు. ఇన్నింటిలో ప్రతిభగల సదాశివకి చిత్రలేఖనంలో కూడా అభిరుచి ఉన్నదంటే సరిపోదు. సదాశివ చేయితిరిగిన చిత్రకారుడు. ఈ విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. అంటే చిత్రకళ సదాశివ వ్యక్తిత్వంలోని మరో పార్శ్వం. ఒకే వ్యక్తికి ఇటువంటి అనేక పార్శ్వాలుండటం చాలా అరుదు. అటువంటివారిని బహుముఖ ప్రజ్ఞాశాలి అనాలి.

సామల సదాశివ తండ్రి సామల నాగయ్య పంతులు. పూర్వపు ఆదిలాబాద్ జిల్లా లో భాగమైన దహెగామ్ మండలం తెనుగుపల్లెలో సామల సదాశివ జన్మించారు. ఉర్దూ సాహిత్య చరిత్ర, అమ్జద్ రుబాయిలు, మలయ మారుతాలు, సంగీత శిఖరాలు మొదలైనవి వీరి రచనలు. అమ్జద్ రుబాయిలు అనువాదానికి 1964లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ అనువాద రచన పురస్కారం లభించింది. కాకతీయ, తెలుగు విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయి. సామల సదాశివ రచనల్లో భాష సహజసుందరంగా సరళంగా, ముచ్చట్ల రూపంలో ఉంటుంది.

81. సదాశివకు ఉత్తమ అనువాద రచన పురస్కారం ఏ గ్రంథానికి లభించింది.

1) స్వరలయలు 2) అమ్జద్ రుబాయిలు

3) సంగీతశిఖరాలు 4) మల మారుతాలు

82. సామలసదాశివ రచనల్లో భాష ఇలా ఉంటుంది.

1) సహజసుందరంగా
2) సరళంగా
3) ముచ్చట్ల రూపంలో
4) పై వన్నీ

83. సదాశివ ఎక్కడ జన్మించారు?

1) తెనుగుపల్లెలో
2) వేంపల్లెలో
3) నారపల్లిలో
4) బిజినేపల్లిలో

84. సదాశివ ఏఏ భాషలలో పండితుడు?

1) ఉర్దూ, మరాఠీ
2) మరాఠీ, బెంగాలీ
3) హిందీ, ఒరియా
4) తమిళం, కన్నడం

85. సామల సదాశివకు ఈ రంగంలో పాండిత్యం ఉంది.

1) సంగీతం
2) పురాణ ప్రవచనం
3) ఆయుర్వేద వైద్యం
4) నాటకరంగం

86. సామల సదాశివరకు ఏ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది?

1) కాకతీయ విశ్వవిద్యాలయం
2) పాలమూరు విశ్వవిద్యాలయం
3) తెలంగాణ విశ్వవిద్యాలయం
4) వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

87. సదాశివకు ఈ రంగంలోనూ ప్రవేశం ఉంది?

1) చిత్రలేఖనం
2) సినిమా రంగం
3) నాటక రంగం
4) పైవేవీ కాదు

88. సదాశివ తండ్రిగారి పేరు

1) నాగయ్య పంతులు
2) వీరయ్య పంతులు
3) నాగేంద్ర పంతులు
4) పై వేవీ కావు

89. సదాశివ రాసిన గ్రంథం

1) సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర
2) తెలుగు సాహిత్య చరిత్ర
3) ఉర్దూ సాహిత్య చరిత్ర
4) ఆంగ్ల సాహిత్య చరిత్ర

90. సామల సదాశివ రాసిన ఏ గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది?

1) సరిగమలు 2) స్వరలయలు

3) లయగతులు 4) నాట్యరీతులు

**ఈ కింది ఆంగ్ల అంశం ఆధారంగా రూపొందించిన ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి.**

**PM GUJARAT VISIT:**

Prime Minister Narendra Modi on Dec 15th 2020 laid foundation stones for several development projects in the state of Gujarat. These projects include world's biggest Renewable Energy Park, being set up close to Indo Pak border, near Khavda village in Kutch district, a desalination plant, a fully automated milk processing of Sarhad dairy and a packing plant.

Gujarat Tourism Minister Vasanbhai Ahir has said that Hybrid Renewable Energy Park will produce 30 Giga watt solar and wind energy on a vast expanse of waste land situated beyond India bridge from Khava village to Vighakot. He further said that Gujarat government has allotted huge parcel of barren land for this world class, one of its kind, green energy project.

Green energy generating corporate from private and public sector are being given land allotment to establish solar photovoltaic panels and wind mills. Power Grid Corporation of India would be the nodal agency to channelize electricity generated here in to power grid.

The PM also laid foundation stone virtually for a desalination plant coming up at Gundiyali Village near Mandvi in Kutch dist. This plant aims to convert sea water for potable purposes for a population 8 lakh of 300 villages, Prime Minister Modi also laid foundation stone, virtually, for 130 crore rupees milk processing plant of Sarhad dairy. An apex dairy cooperative entity. This massive 2 lakh liter per day milk processing and packaging facility will come up under Rashtriya Kisan Vikas Yojna.

91. ప్రధానమంత్రి ఏ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.?

1) మణిపూర్ 2) గుజరాత్

3) ఉత్తర ప్రదేశ్ 4) హర్యానా

92. ప్రధానమంత్రి ఏ తేదీన శంకుస్థాపన చేశారు.

1) 2020 నవంబర్ 12 2) 2020 డిసెంబరు 13

3) 2020 డిసెంబర్ 15 4) 2020 డిసెంబర్ 9

93. గుజరాత్ పర్యాటక శాఖ మంత్రి?

1) గణేశ్ రావు అహిర్ 2) పవన్ భాయ్ అహిర్

3) కేశూభాయ్ అహిర్ 4) విజయ్ భాయ్ అహిర్

94. రెండు లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ యూనిట్ ఏ పథకం కింద రానుంది?

1) రాష్ట్రీయ దూద్ యోజన 2) రాష్ట్రీయ వికాస్ పరిషత్ పరియోజన

3) రాష్ట్రీయ పశుపోషణ యోజన 4) రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన

95. సర్ హద్ డెయిరీ ప్రాసెసింగ్ ప్లాంట్ ను ఎన్ని కోట్ల రూపాయల వ్యవయంతో చేయనున్నారు?

1) 300 కోట్ల రూపాయలు 2) 130 కోట్ల రూపాయలు

3) 220 కోట్ల రూపాయలు 4) 100 కోట్ల రూపాయలు

96. హైబ్రిడ్  రెన్యువబుల్ ఎనర్జీ పార్కు ఎన్ని గిగావాట్ల సౌర, పవన విద్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది?

1) 40 2) 50

3) 30 4) 60

97. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు ఎవరు భూమి కేటాయించారు

1) కేంద్ర ప్రభుత్వం 2) గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం

3) ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 4) మధ్యప్రదేశ్ ప్రభుత్వం

98. సర్ హద్ డెయిరీ ప్రాసెసింగ్ ప్రాంటుకు ప్రధానమంత్రి ఏ విధానంలో శంకుస్థాపన చేశారు?

1) స్వయంగా వెళ్లి 2) డ్రోన్ విధానంలో

3) వర్చువల్ విధానంలో 4) ఇవేవీ కావు

99. ప్రపంచంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టును ఏ జిల్లాలో నెలకొల్పనున్నారు?

1) కచ్ జిల్లాలో 2) సూరత్

3) వడోదర 4) రాజ్ కోట్

100. సర్ హద్ డెయిరీ ఏ విధానంలో ఏర్పాటైంది.

1) భాగస్వామ్య విధానం 2) సహకార విధానం

3) బహుళజాతి విధానం 4) ఇవేవీ కాదు

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు

## లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ శాఖ, సామాజిక తదితర శాస్త్రాల పీఠం

## నమూనా ప్రశ్నాపత్రం

సమయం: 1 గంట మార్కులు: 100

క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి

1. రాబోయే తెలుగు సంవత్సరం పేరు

   A) శుభకృత్ B) శోభకృత్
   C) శార్వరి D) క్రోధి

2. ఎర్రకోట, రాష్ట్రపతి భవన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఎగరవేసే త్రివర్ణ పతాకం ఏ రాష్ట్రంలో తయారవుతుంది?

   A) తెలంగాణ B) ఆంధ్రప్రదేశ్
   C) కర్ణాటక D) గుజరాత్

3. దేశంలో మొదటిసారి ఐ.ఐ.టి.ని ఎక్కడ నెలకొల్పారు?

   A) మద్రాసు B) ఖర్గపూర్
   C) రాంచి D) న్యూఢిల్లీ

4. చంద్రయాన్–2లో వాడిన రోవర్ పేరు

   A) విజ్ఞాన్ B) విక్రమ్
   C) ఆర్బిటర్ D) ప్రజ్ఞాన్

5. సగటు ఆయుఃప్రమాణం అత్యధికంగా ఉన్న దేశం

   A) చైనా B) జపాన్
   C) నేపాల్ D) భూటాన్

6. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా అని ఏ నగరాన్ని పిలుస్తారు?

   A) హైదరాబాద్ B) మైసూర్
   C) బెంగళూర్ D) చెన్నై

7. ఈనాడు ఆదివారంలో ప్రచురితమయ్యే పిల్లల శీర్షిక

   A) బాలవినోదిని B) బాలరంజని

C) బాలభారతం D) చిన్నారి

8. 'ఛేజ్ యువర్ డ్రీమ్స్' రచయిత

A) జయప్రకాష్ నారాయణ B) విరాట్ కొహ్లీ

C) కపిల్ దేవ్ D) సచిన్ తెందూల్కర్

9. ఎంటమాలజీ అనేది

1) మానవ ప్రవర్తన అధ్యయన శాస్త్రం 2) పదాల పుట్టుక అధ్యయన శాస్త్రం

3) గ్రహగమన అధ్యయన శాస్త్రం 4) కీటకాల అధ్యయనశాస్త్రం

10. పిడిఎఫ్ పూర్తి రూపం ఏమిటి

1) ప్రింటెడ్ డాక్యుమెంట్ ఫార్మట్ 2) పోర్టబుల్ డాక్యుమెంట్ ఫార్మట్

3) పేయబుల్ డాక్యుమెంట్ ఫార్మట్ 4) ప్రింటెడ్ డెస్క్ టాప్ ఫార్మట్

★ ఇటువంటి 100 ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుంది.